# సైన్స్ అండ్ టెక్నాలజీ

## పర్యావరణ సంబంధ సమకాలీన అంశాలు

1. మనదేశంలో 2016 సంవత్సరానికి ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన 'ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇంప్లిమెంటేషన్ రెడీనెస్' సర్వే ప్రకారం మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) రాజస్థాన్ సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

2. ప్రపంచ సునామీ అవగాహన దినోత్సవాన్ని (World Tsunami Awareness Day) ఎప్పుడు నిర్వహిస్తారు?

ఎ) అక్టోబరు 5 బి) నవంబరు 5 సి) డిసెంబరు 5 డి) ఆగస్టు 5

3. ప్రపంచవ్యాప్తంగా మొదటిసారి సునామీ అవగాహన దినోత్సవాన్ని ఏ సంవత్సరంలో జరుపుకున్నారు?

ఎ) 2004 బి) 2008 సి) 2012 డి) 2016

4. మనదేశంలో ఏ రాష్ట్ర కేబినెట్ మొదటిసారి ఫ్లై యాష్ ఉపయుక్త యోచన (Fly Ash Utilization Policy) కు ఆమోదముద్ర వేసింది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) మహారాష్ట్ర సి) తెలంగాణ డి) మధ్యప్రదేశ్

5. కిందివాటిలో ఫ్లై యాష్‌కు సంబంధించి సరైన వాక్యం/ వాక్యాలు ఏవి?

(i) ఇది థర్మల్ పవర్ స్టేషన్స్ దగ్గర బొగ్గును మండిస్తున్నప్పుడు వెలువడిన ఉపఉత్పన్నం.

(ii) ఇది మైక్రాన్ పరిమాణంలో మాత్రమే ఉంటూ ప్రాథమికంగా సిలికా, అల్యూమినా, ఐరన్ లాంటి పదార్థాలతో నిర్మితమై ఉంటుంది.

(iii) ఇది వాయుకాలుష్య కారకంగా కూడా దుష్ప్రభావాన్ని చూపిస్తుంది.

ఎ) i, iii మాత్రమే బి) ii & iii మాత్రమే సి) iii మాత్రమే డి) i, ii, iii

6. ప్రపంచంలోనే మొదటిసారిగా మనదేశంలోని ఏ రాష్ట్రంలో సుమారు 117 కుటుంబాలకు చెందిన 1,600 రకాల హాలోఫైట్‌ల (లవణయుత ఆవాసాల్లో పెరిగే మొక్కలు) జన్యుపరమైన ఉద్యానవనాన్ని (Genetic Garden of Halophytes) ప్రారంభించారు?

ఎ) మహారాష్ట్ర బి) గుజరాత్ సి) తమిళనాడు డి) కేరళ

7. కింద పేర్కొన్న ఏ సంస్థ ప్రపంచంలోనే ప్రప్రథమ జెనెటిక్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి, దానిలో హాలోఫైట్‌లను పొందుపరిచింది?

ఎ) హాలోఫైట్ బయోటెక్నాలజీ సెంటర్

బి) ఇన్‌స్టిట్యూట్ ఫర్ సస్టెయినబుల్ హాలోఫైట్ యుటిలైజేషన్

సి) ఎం.ఎస్. స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్

డి) బీర్బల్ సాహ్ని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పేలియో బోటనీ

8. మనదేశంలో ఇప్పటికి మొత్తం ఎన్ని టైగర్ రిజర్వ్‌లు ఉన్నాయి?

ఎ) 45 బి) 50 సి) 55 డి) 37

9. 2016 సంవత్సరానికి సంబంధించి కేకషన్ బసు (Kehkashan Basu) కు కిందివాటిలో ఏ అవార్డు లభించింది?

ఎ) అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా పురస్కారం

బి) అంతర్జాతీయ బాలల శాంతి బహుమతి

సి) అంతర్జాతీయ బాల శాస్త్రవేత్తల ప్రోత్సాహక బహుమతి

డి) ప్రపంచ బాల మేధావుల పురస్కారం

**10.** కిందివాటిలో ఏ రాష్ట్ర ప్రభుత్వం సుమారు అయిదు నెలలపాటు నర్మదా నది పరిరక్షణ కోసం 'నర్మదా సేవా యాత్ర' కార్యక్రమాన్ని నిర్వహించింది?

ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర సి) మధ్యప్రదేశ్ డి) రాజస్థాన్

**11.** మనదేశంలో మొదటిసారిగా ద్రవీకృత సహజవాయువు (LNG – Liquified Natural Gas) తో నడిచే, కాలుష్యం లేని బస్‌ను ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) మహారాష్ట్ర బి) ఆంధ్రప్రదేశ్ సి) ఉత్తర్ ప్రదేశ్ డి) కేరళ

**12.** ఏటా ఫిబ్రవరి 2న ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని (World Wetland Day) నిర్వహిస్తారు. అయితే 2017 సంవత్సరానికి సంబంధించి ఈ దినోత్సవ నినాదం ఏమిటి?

ఎ) విపత్తు ప్రమాదాన్ని తగ్గించడానికి చిత్తడి నేలలు
బి) చిత్తడి నేలలు – భావి సంపద
సి) చిత్తడి నేలలు – ప్రమాదం
డి) చిత్తడి నేలల నిర్వహణ – ప్రకృతి వనరులు

**13.** మనదేశంలో మొదటిసారిగా అధికారిక మస్కట్‌ను పరిచయం చేయబోతున్న టైగర్ రిజర్వ్ ఏది?

ఎ) సునాబేడా (ఒడిశా)
బి) కన్హా (మధ్యప్రదేశ్)
సి) గురుఘసిదాస్ (చత్తీస్‌గఢ్)
డి) కుద్రేముఖ్ (కర్ణాటక)

**14.** 2017 సంవత్సరానికి నేషనల్ బయోడైవర్సిటీ కాంగ్రెస్ (NBC) ఎక్కడ జరిగింది?

ఎ) లఖ్‌నవూ బి) దిల్లీ సి) తిరువనంతపురం డి) గోవా

**15.** 2017 ఎన్‌బీసీ (NBC – National Biodiversity Congress) ముఖ్య ఉద్దేశం ఏమిటి?

ఎ) స్థిరమైన అభివృద్ధి కోసం జీవవైవిధ్య ప్రధాన స్రవంతి
బి) జీవవైవిధ్యం – సంరక్షణ
సి) జీవవైవిధ్య ప్రాధాన్యం, నిశ్చలాభివృద్ధి
డి) జీవులు, సంపాదన విలువ

**16.** ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రిసెర్చ్ (ICAR) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం మనదేశంలో చీడలు/ తెగుళ్ల ద్వారా సంవత్సరిక ఫలసాయానికి ఎంత శాతం నష్టం వాటిల్లుతోంది?

ఎ) 15% – 20%
బి) 20% – 25%
సి) 25% – 30%
డి) 30% – 35%

**17.** మద్రాస్ హైకోర్టు (మధురై బెంచ్) కిందివాటిలో ఏ వృక్షజాతిని నిర్మూలించమని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది? (ఇటీవలి కాలంలో ఈ వృక్షజాతిని వ్యవసాయ రంగం, పర్యావరణానికి విఘాతం కలిగించే/ దాడి చేసేదిగా నిర్ధారించారు).

ఎ) ప్రోసోపిస్ జులిఫెరా (సర్కారు తుమ్మ)
బి) అకేసియా నీలోటికా (నల్లతుమ్మ)
సి) కేసియా సయామియా (సీమ తంగేడు)
డి) అల్‌బిజ్జియా లెబెక్ (దిరిసెన)

**18.** కిందివాటిని జతపరచండి.

| సంస్థ | ప్రదేశం |
|---|---|
| a) ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (FRI) | i) జబల్‌పూర్ |
| b) ట్రాపికల్ ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (TFRI) | ii) కోయంబత్తూర్ |
| c) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ జెనెటిక్స్ అండ్ ట్రీ బ్రీడింగ్ (IFGTB) | iii) డెహ్రాడూన్ |

ఎ) a-i, b-ii, c-iii బి) a-iii, b-i, c-ii సి) a-iii, b-ii, c-i డి) a-ii, b-i, c-iii

**19.** ప్రపంచంలో వన్యప్రాణులపై సరైన అవగాహన కల్పించడానికి 2017 సంవత్సరానికి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం" (World Wildlife Day) ఎప్పుడు నిర్వహించారు?

ఎ) జనవరి 3 బి) ఫిబ్రవరి 3 సి) మార్చి 13 డి) మార్చి 3

**20.** 2017 సంవత్సరానికి ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నినాదం ఏమిటి?

ఎ) వన్యప్రాణి సంరక్షణ (Conservation of wildlife)

బి) వృక్షాలు నాటడం (Tree Plantation)

సి) యువ స్వరాలను వినండి (Listen to the young voices)

డి) వన్యప్రాణులతో స్నేహభావం (Friendship with the wildlife)

**21.** 2017 సంవత్సరంలో 'ఆపరేషన్ థండర్ బర్డ్' మన దేశంలో ఎప్పుడు నిర్వహించారు?

ఎ) జనవరి 30 నుంచి ఫిబ్రవరి 19 వరకు

బి) జనవరి 20 నుంచి ఫిబ్రవరి 18 వరకు

సి) జనవరి 10 నుంచి జనవరి 30 వరకు

డి) జనవరి 8 నుంచి జనవరి 28 వరకు.

**22.** మనదేశంలో ప్రథమ తేలియాడే ప్రాథమిక పాఠశాల (Floating Elementary School) ను ఏ సరస్సుపై ప్రారంభించారు?

ఎ) దాల్ సరస్సు బి) లోక్‌టక్ సరస్సు

సి) చిల్‌కా సరస్సు డి) ఉదంపూర్ సరస్సు

**23.** నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ అనే ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానాన్ని రాజ్యాంగం నిర్దేశించిన ఏ ఆర్టికల్ ద్వారా ఏర్పాటు చేశారు?

ఎ) 12వ బి) 20వ సి) 21వ డి) 22వ

**24.** 2017 మేలో ఏనుగుల జనాభా గణన ఏకకాలంలో జరపడానికి నిర్ణయం తీసుకున్న రాష్ట్రాలు ఏవి?

(i) ఒడిశా (ii) పశ్చిమ్ బంగ

(iii) ఛత్తీస్‌గఢ్ (iv) ఝార్ఖండ్

ఎ) (i) & (iv) మాత్రమే బి) (i) & (ii) మాత్రమే

సి) (i) & (iii) & (iv) మాత్రమే డి) (i), (ii), (iii) & (iv)

**25.** దేశ న్యాయస్థానాల చరిత్రలో తొలిసారిగా ఏ రాష్ట్ర హైకోర్టు గంగా యమునా నదులను సజీవతత్త్వం కలవిగా ప్రకటించింది?

ఎ) బిహార్ బి) ఉత్తర్ ప్రదేశ్

సి) ఉత్తరాఖండ్ డి) మధ్యప్రదేశ్

**26.** 2017 సంవత్సరానికి ప్రపంచవ్యాప్తంగా 11వ ఎర్త్ అవర్‌ను ఏ రోజున నిర్వహించారు?

ఎ) మార్చి 25 బి) ఫిబ్రవరి 28 సి) మార్చి 23 డి) మార్చి 20

**27.** ఎర్త్ అవర్‌ను ఏటా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించేది...?

ఎ) నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (NGT)

బి) ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ కంట్రోల్ అథారిటీ (EPCA)

సి) వరల్డ్ ఏనిమల్ వెల్ఫేర్ బోర్డ్ (WAWB)

డి) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్



www.eenadupratibha.net
www.eenadupratibha.net

**28.** 2017లో మన దేశంలో "ఆపరేషన్ థండర్ బర్డ్స్"ను విజయవంతంగా నిర్వహించిన సంస్థ ఏది?

ఎ) ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (IUCN)

బి) వైల్డ్‌లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో (WCCB)

సి) నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (NMCG)

డి) వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (WII)

**29.** ఏ దేశం దేశవ్యాప్తంగా లోహ గనుల తవ్వకాన్ని ఇటీవల నిషేధించింది?

ఎ) నార్వే బి) ఆస్ట్రేలియా సి) EI సాల్వడోర్ డి) కెనడా

## జవాబులు

1-ఎ; 2-బి; 3-డి; 4-బి; 5-డి; 6-సి; 7-సి; 8-బి; 9-బి; 10-సి; 11-డి; 12-ఎ; 13-బి; 14-సి; 15-ఎ; 16-డి; 17-ఎ; 18-బి; 19-డి; 20-సి; 21-ఎ; 22-బి; 23-సి; 24-డి; 25-సి; 26-ఎ; 27-డి; 28-బి; 29-సి.

**రచయిత: కొర్లాం సాయివెంకటేష్**

www.eenadupratibha.net

www.eenadupratibha.net